క్లుప్తంగా

కళాకారులకు కంచుకోట సామర్లకోట



వారెవ్వా జతగాళ్లు సినిమా లోగోను ఆవిష్కరిస్తున్న దవులూరి దొరబాబు

సామర్లకోట: కళాకారులకు కంచుకోటగా ఉన్న సామర్లకోటలో తిరిగి కళాకారులు తయారు కావడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. కాకినాడ జిల్లాకు చెందిన యువ కళాకారులు నిర్మించిన వారెవ్వా జత గాళ్లు సినిమా లోగోను బుధవారం రాత్రి దొరబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోటలో వలంటీ రుగా పనిచేస్తున్న పిట్టా లక్ష్మణ్ హీరోగా, సలాది సత్య దర్శకత్వంలో తీసిన ఈ సినిమా మంచి హిట్ అవుతుందనే నమ్మకం ఉందం టూ కళాకారులను అభినందించారు. తన కుమార్తె సైతం త్వరలో సినిమా దర్శకురాలిగా పరిచయం కాబోతుందని చెప్పారు. ఈ మేరకు కేక్ కట్ చేసి సినిమా లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్ ఉబా జాన్‌మోజెస్, కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, పిట్టా సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శృంగార వల్లభునికి చక్రస్నానం



శృంగార వల్లభుడికి చక్రస్నానం నిర్వహిస్తున్న వేదపండితులు

పెద్దాపురం: స్వయంభూ తొలి తిరుపతి శృం గార వల్లభునికి బుధవారం చక్రస్నానం, పూర్ణాహుతి అత్యంత వైభవోపేతంగా నిర్వ హించారు. స్వామి దివ్య కల్యాణోత్సవాల్లో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు కర్రి జగదీష్, రాకుర్తి కుమారి, పుల్లేటి కుమా ర్‌ల ఆధ్వర్యంలో వేదపండితులు స్థానిక కోనే రులో చక్రస్నానం, అనంతరం పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచే బుచ్చి రాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా చండీ హోమం



మరిడమ్మ ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళ వారం చండీ హోమం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ ఈఓ సీహెచ్‌వీ రామ్మోహన రావు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చా రణల మధ్య వైభవోపేతంగా హోమం జరిగిం ది. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవా రిని దర్శించుకున్నారు.

అక్రమ నిర్మాణదారుడికి నోటీసు

సాక్షి ఇంపాక్ట్

సామర్లకోట: సామర్లకో ట-ఉండూరు రోడ్డులో పంట కాలువ గట్టుపై రోజురోజుకూ ఆక్రమ ణలు పెరిగిపోతుండడం పై 'ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా' అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథ నానికి పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి కుమార్‌రాజా బుధ వారం ఉండూరులో అక్రమ కట్టడం నిర్మిస్తున్న వ్యక్తికి నోటీసులు జారీచేశారు.

వైద్య శిబిరంలో 500 మందికి పరీక్షలు

సామర్లకోట: స్థానిక బళ్ల మార్కెట్‌లో మెడికవర్ ఆస్పత్రి వారిచే బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ప్రారంభించారు. వైద్యులు విజయ్‌కుమార్, అభిలాష్‌ల ఆధ్వర్యం లో సుమారు 500 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్లు ఉబా జాన్‌మోజెస్, గోకిన సునేత్రదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

8న రన్ ఫర్ జీసస్

కరప: 8వ తేదీన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడు పి.డేవిడ్‌రాజు కోరారు. ఇందులో మండలంలోని సేవకులంతా పాల్గొనాలన్నారు. ఆ రోజు ఉదయం ఏడు గంట లకు గొర్రిపూడిలోని రెవరెండ్ డాక్టర్ ఆర్.ప్రతాప్ కుమార్ మందిరం నుంచి పాతర్లగడ్డ, పెనగు దురు గ్రామాల మీదుగా కరపలోని రెవ.కలవల అబ్రహం మందిరం వద్దకు చేరుకుంటుం దన్నారు.

అచ్చంగా సంపద కేంద్రాలే

- చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలతో ఆదాయం
- కేంద్రాల్లో ఊపందుకున్న సేంద్రియ ఎరువుల తయారీ
- సచివాలయాలకు ప్రోత్సాహమందిస్తున్న ప్రభుత్వం



గోర్సలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం



సేంద్రియ ఎరువుల తయారీ

కొత్తపల్లి: చెత్తే కదా అని తీసి పారేసే రోజులు పోయాయండి.. ఇప్పుడదే చెత్త గ్రామ సచివాల యాలకు ఆదాయ వనరుగా మారుతోంది. ఇంటిం టా సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్ట్ తయారుచేసి అన్నదాతలకు విక్రయించి సంపద సృష్టిస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో చెత్త నుంచి సంపద కేంద్రాల్లో సేంద్రియ ఎరువుల తయారీ, అమ్మకాలు ఊపందుకున్నాయి. దీనివల్ల వ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరగడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. మరోవైపు సచివాలయా లకు ఆదాయం పెరగడం వల్ల గ్రామాభివృద్ధికి సైతం అవకాశమేర్పడుతుందని జిల్లా ఉన్నతాధికా రులంటున్నారు.

గత ప్రభుత్వ హయాంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించ డంతో గ్రామాల్లో చెత్త నిర్వహణ సజావుగా సాగ డంతో పాటు సచివాలయాలకు ఆదాయం సమ కూరుతోంది. ఉదాహరణకు కొత్తపల్లి మండలం లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలన్నీ గత ప్రభుత్వంలో అలంకార ప్రాయంగా మిగిలిపో యాయి. సిబ్బందికి వేతనలు చెల్లించకపోవడంతో ఆయా కేంద్రాలన్నీ పూర్తిగా మూలకు చేరిపో యాయి. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక వాటిపై దృష్టి పెట్టడంతో

ప్రస్తుతం కొత్తపల్లి, గోర్స, కొత్తమూలపేట, కొమర గిరి, కొండెవరం, ఉప్పాడ, పొన్నాడతో పాటు 17 సంపద కేంద్రాల్లో లక్ష్యానికి అనుగుణంగా వానపా ముల ఎరువును ఉత్పత్తి చేస్తున్నారు. ప్రస్తుతం నెలకు సుమారు 23 టన్నుల ఎరువు తయారుచేసి రైతులకు విక్రయించి ఆయా సచివాలయాలకు అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.

పనితీరులో మార్పులు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పని తీరులో గుణాత్మక మార్పు వచ్చింది. అవసరమైన వనరులు సమకూర్చి, సిబ్బందిని నియమించడంతో కేం ద్రాల్లో సేంద్రియ ఎరువుల తయారీ ఊపందుకుం ది. ఈ విషయంలో మండలంలోని కొత్తమూలపేట ముందంజలో ఉంది. గ్రీన్ అంబాసిడర్ల స్థానాల్లో పనిచేసే సిబ్బంది గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేక రించి కేంద్రాలకు తరలిస్తున్నారు. వాటిని అక్కడ ప్రోసెసింగ్ చేసి అనంతరం సేంద్రియ ఎరువుల తయారీ చేపడుతున్నారు. వర్మీ కంపోస్ట్‌ను కిలో రూ.8 నుంచి రూ.10 చొప్పున రైతులకు, ప్రజలకు విక్రయిస్తున్నారు. ఈ విధంగా అక్కడి సచివాలయా లకు ఆదాయం సమకూరుతోంది.

ఎరువుల తయారీపై ప్రత్యేక దృష్టి



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించాం. చెత్తను సేకరించేందుకు ప్రభుత్వం వాహనాలను సైతం మంజూరు చేసింది. గ్రామంలో ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు ప్రయ త్నం చేస్తున్నాం. ప్రతి కేంద్రంలో నెలకు సుమారుగా 2 టన్నుల ఎరువు తయారవుతుంది. ఈ ఎరువును గ్రామ సచివాలయాల్లో, రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నాం.

– శ్రీనివాస్, ఉప్పాడ, కుతుకుడుమిల్లి గ్రామ కార్యదర్శి

సేంద్రియ ఎరువులకు డిమాండ్



కేంద్రాల్లో తయారు చేసిన సేంద్రియ ఎరువులకు మంచి డిమాండ్ ఉంది. పొలాల్లో వేసుకునేందుకు రైతులు ఈ ఎరువును కొనుగోలు చేస్తున్నారు. కేంద్రాలకు చుట్టుపక్కలున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు సైతం శిక్షణనిచ్చాం. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది.

– భాస్కరరావు, ఎంపీడీవో, కొత్తపల్లి

వైభవంగా పేరంటాలమ్మ జాతర

కోటనందూరు: మండలంలోని టీజే నగరంలో పేరంటాలమ్మతల్లి జాతర మహోత్సవం బుధ వారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పరి సర గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లిం చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్ల రాంబాబు, ఆలయ కమిటీ సభ్యుల సహకారంలో ఏర్పాటు చేసిన బాణసం చా కాల్పులు, రామాంజనేయ యుద్ధం, సత్య హరిశ్చంద్ర నాటకాలు, చిన్నారుల కోలాట ప్రద ర్శనలు, డాన్స్ బేబీ డాన్స్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేత



కాకినాడ జీజీహెచ్‌లో ఆదిలక్ష్మికి పింఛను అందిస్తున్న వలంటీర్ శివ

తొండంగి: మండలంలోని కోదాడ సచివాలయం–2 పరిధిలోని గొర్సపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగ వృద్ధురాలు కాలిన ఆదిలక్ష్మి అనారోగ్యంతో కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతోంది. ఆమె పెన్షన్ లబ్ధిదారు కావడంతో గ్రామ వలంటీరు అంబుజాలపు శివ తన సొంత ఖర్చులతో కాకినాడ ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేశాడు. వలంటీర్ శివను గ్రామ సర్పంచ్, అధికారులు అభినందించారు.

మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పాలన



మహిళా సంఘాలకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు
- ముఖ్యమంత్రి చిత్రపటానికి మహిళల క్షీరాభిషేకం

సామర్లకోట: మహిళా అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణ పరిధిలోని మహిళా సంఘాలకు స్థానిక పూర్ణా కల్యాణ మండ పంలో నిర్వహించిన ఆసరా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా లబ్ధి దారుల ఖాతాలకే చేరేలా నూతన ఒరవడిని తీసుకొచ్చారన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రతి మహిళను లక్షాధికారిని చేయాలని నిర్ణయించారని, దానిని జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న పథ కాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళా వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపు నిచ్చారు.

జీవితకాలం ముఖ్యమంత్రిగా కొనసాగించాలి

కడుపులో ఉన్న బిడ్డ నుంచి అవ్వా తాతల వరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగ న్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొ రేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మహిళ లకు జరుగుతున్న మేలును దృష్టిలో ఉంచుకొని జగ న్‌మోహన్‌రెడ్డిని జీవిత కాలం ముఖ్యమంత్రిగా కొనసాగించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చారని నియోజకవర్గ ప్రజలు మెచ్చుకునే విధంగా ప్రజలకు సేవలు చేస్తానని దొరబాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భం గా మహిళా సంఘాలకు నమూనా చెక్కును అందజే శారు. అనంతరం మహిళలు ముఖ్యమంత్రి చిత్రప టానికి క్షీరాభిషేకం చేశారు. మహిళలు జగన్‌మోహ న్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఉబా జాన్‌మోజెస్, అయ్యరక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్, వైస్ చైర్‌పర్సన్ గోకిన సునేత్రదేవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారా యణ తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పని మన నేత జగన్

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు
- ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: మాట తప్పని మన నేత సీఎం జగన్ అని, ఆయన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. బుధవారం గొల్లప్రోలులో నగర పంచాయతీ, మండలంలోని డ్వాక్రా సంఘా లకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పం పిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 956 డ్వాక్రా సంఘాల్లో 9,563 మంది సభ్యులకు రూ.6.36 కోట్లు, నగర పంచాయతీలోని 379 సంఘాల్లో 3,691 మంది లబ్ధి దారులకు రూ.3.18 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేతల ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో కోవిడ్ కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో హామీలు ఇవ్వడమే తప్ప అమలు చేయడం లేదన్నారు. కల్లబొల్లి మాట లతో చంద్రబాబు ప్రజలను మోసగించారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. అనం తరం డ్వాక్రా మహిళలతో కలసి ముఖ్యమంత్రి జగ న్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు.నగర పంచాయతీ చైర్మన్ గండ్రేటి మంగతా యారు, వైస్ చైర్మన్ తెడ్లపు అలేఖ్య, జెడ్పీటీసీ సభ్యుడు ఉలవకాయల నాగలోవరాజు, నాయకుడు అరిగెల రామయ్యదొర పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే దొరబాబు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన



కొమరగిరిలో సచివాలయ కన్వీనర్‌కు కిట్ అందిస్తున్న నాయకులు

కొత్తపల్లి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా ఉన్నారని వైఎస్సార్ సీపీ సచివాలయాల మండల కన్వీనర్ ఉమ్మిడి జాన్ అన్నారు. మండలంలోని శ్రీరాంపురం, కొమరగిరి, గొర్సలో బుధవారం పార్టీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివా లయ కన్వీనర్లకు కిట్లు అందించారు. జాన్ మాట్లా డుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యుడిగా భావించి అనేక సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ నెల 7 నుంచి ప్రతి ఇంటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అతికించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎ స్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచే యాలన్నారు. సర్పంచులు రావి రమేష్, రొంగల వీరబాబు, ఎంపీపీ చెట్టుబత్తిన సురేష్‌కుమార్, గాద్రాల వెలమరెడ్డి, కటారి చంటిబాబు, నంగన అన్నవరం, కాజులూరి రమణారెడ్డి, గుల్లపల్లి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల రథోత్సవం



చేబ్రోలులో సీతారాముల రథోత్సవం



గొల్లప్రోలులో పాదాంబిక అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు

పిఠాపురం: గొల్లప్రోలు మండలం చేబ్రోలులో వేం చేసి ఉన్న సీతారాముల ఆలయం వద్ద స్వామివారి కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇం దులో భాగంగా రాత్రి రథోత్సవాన్ని నిర్వహించారు. బ్యాండ్ మేళాలు, విద్యుత్ దీపాలంకరణలు, బాణ సంచా కాల్పులు ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి. స్వామివారికి బుధవారం ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరి సర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తర లివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు

గొల్లప్రోలు నగర పంచాయతీ రైల్వే స్టేషన్ వద్ద వేం చేసి ఉన్న శ్రీపాదాంబిక అమ్మవారిని బుధవారం ఉదయం సూర్య కిరణాలు తాకాయి. దీంతో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకూ సూర్యకిరణాలు అమ్మవారిని తాకినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు

కొత్తపల్లి: స్థానిక శ్రీధర్మశాస్త్రా ఆలయంలో అయ్య ప్పస్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి సుందరంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

అపరాల సాగుతో అదనపు ఆదాయం

కరప: రబీ పంట తర్వాత అపరాలు, పచ్చిరొట్ట సాగు చేసేలా రైతులను చైతన్యపరచాలని కరప సబ్ డివిజన్ ఏడీఏ కె.బాబూరావు అన్నారు. బుధవారం నడకుదు రులో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో పంటగా పెసలు, మినుము వంటి అపరాలు సాగు చేస్తే రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. సాగు పద్ధ తులు, చీడ, పీడల నివారణ చర్యలను వివరించారు. అపరాలు, పచ్చిరొట్ట విత్తనాలు రాయితీపై అందిస్తున్నా మన్నారు. సర్పంచ్ డి.లలితకుమారి, ఉప సర్పంచ్ మాధవస్వామి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోమాటి ఏసుబాబు, వీఏఏ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఐటీయూ ధర్నా

కాకినాడ సిటీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక అనుకూల విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలో జరిగిన కార్మిక కర్షక పోరాట ప్రదర్శనకు సంఘీభావంగా కాకినాడలో సీఐటీయూ నాయకులు ఆందోళన చేపట్టారు. స్థానిక మెయిన్‌రోడ్ పోస్టాఫీసు వద్ద జరిగిన ఆందోళనలో సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, ఏపీఆ ర్‌పీఏ పెన్షనర్ల సంఘ రాష్ట్ర కోశాధికారి సీహెచ్ సత్య నారాయణ రాజు, సీఐటీయూ నాయకులు పలివెల వీరబాబు, ఎంకే జ్యోతి, రాజేశ్వరి, భారతి తదితరులు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ పాలకులు దేశ సం పదను అదాని, అంబానీలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ప్రైవేట్‌పరం చేస్తున్నారని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచాలన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి



పిఠాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొరబాబు



పెద్దాపురంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళి

సామర్లకోట: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని స్థానిక బళ్ల మార్కెట్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్‌రామ్ విశేష కృషి చేశార న్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చై ర్మన్లు ఉబా జాన్ మోజెస్, గోకిన సునేత్రదేవి, కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరి గిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి పాల్గొని ఆయన చిత్రపటా నికి నివాళులర్పించింది. కార్యక్రమంలో కమిషనర్ జంపా సురేంద్ర, వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మిలు పాల్గొన్నారు. కాం ద్రకోట హరిజనపేటలో జైభీమ్, జగజ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, సొసైటీ అధ్యక్షులు పల్ల గం గారావు, సర్పంచ్ శ్రీనివాస్‌లు పాల్గొని జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించారు. స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

పిఠాపురం: పిఠాపురం పట్టణంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఇంది రానగర్ 5, 7వార్డుల్లో జగ్జీవన్‌రామ్ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెండెం దొరబా బు హాజరై జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొజ్జా రామయ్య, గండేపల్లి బాబీ, బోను దేవా తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండలంలోని వాకతిప్ప, కొండెవరం, అమీనాబాద్, మూలపేటలో జగ్జీవన్‌రామ్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేకును కోసి అందరికీ పంచారు. పార్టీ మండలాధ్య క్షుడు ఆనాల సుదర్శన్, సచివాలయాల మండల కన్వీనర్ ఉమ్మిడి జాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి సత్కారం

కాకినాడ రూరల్: పాట్నాలో ఇటీవల జరిగిన మహి ళల వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్‌లో రజత పతకం సాధించిన కాకినాడ రాజేంద్రనగర్‌కు చెందిన కాదు లూరి అభిషిక్తను రమణయ్యపేట ఏపీఐఐసీ కాల నీలో బుధవారం సత్కరించారు. అడబాల ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో చైర్మన్ రత్నప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో ఐఎంఏ మాజీ అధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ మాట్లాడారు. వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్‌లో రజిత పతకం సాధించడం గర్వంగా ఉందన్నారు. మరోఅతిథి రాజారపు మహేష్ మాట్లాడుతూ భువనేశ్వర్‌లో సోషయాలజీ ఆనర్స్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న అభిషిక్త వెయిట్ లిఫ్టింగ్‌లో రాణించడం అభినందనీయమన్నారు. తాను 8 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనట్లు అభిషిక్త తెలిపారు. బుద్ధరాజు సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సొమ్ము అందజేత



బాధితురాలికి సొమ్ము అందజేస్తున్న పోలీసులు

పిఠాపురం: ఆటో ఎక్కిన ప్రయాణికురాలు తన బ్యాగును మరిపోయి వెళ్లిపోయింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించగా మూడు గంటల్లోనే సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ సమక్షంలో ఆ బ్యాగు అప్పగిం చారు. పోలీసుల కథనం ప్రకారం.. గొల్లప్రోలు యూనియన్ బ్యాంకు వద్ద గోకివాడకు చెందిన డి.భవాని పిఠాపురం వరకూ ఆటో ఎక్కింది. పిఠా పురం చర్చి సెంటర్‌లో ఆమె ఆటోలో బ్యాగు మర్చి పోయి దిగిపోయింది. వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీ సులు ఆటోను గుర్తించి బ్యాగులో ఉన్న రూ.20,400 సొమ్మును భవానికి అందజేశారు.

కొత్త కార్యవర్గం ఎన్నిక

బాలాజీచెరువు: డాక్టర్ డీవీ రాజు మల్టీఆర్గాన్ ఫౌం డేషన్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. స్థానిక దేవాలయం వీధిలోని ఫౌండేషన్ కార్యాలయంలో ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా డాక్టర్ కె.రామస్వరూప్, కార్యదర్శిగా డాక్టర్ బాదం బాలకృ ష్ణ, కోశాధికారిగా కె.రవిచంద్ర, మొదటి వైస్ చైర్మన్‌గా డాక్టర్ విజయలక్ష్మి, రెండో వైస్ చైర్మన్‌గా ఎం.విశ్వేశ్వర రావు, జాయింట్ సెక్రటరీగా ఏఆర్ మోహనరావు, పీఆర్వోగా పాలడుగు సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు.